TELANGANA RISING
CURE - PURE - RARE

ఇందిరమ్మ ఇండ్లు

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ గృహ నిర్మాణ మండలి





ఇందిరమ్మ ఇండ్లు

క్యూర్ (హైదరాబాద్) ఏరియాలో హౌసింగ్ టవర్లు



నా కల | నా సొంత ఇల్లు

ఇప్పుడు సాధ్యమైంది



మీ కలల ఇంటిని సాకారం చేసుకునే అవకాశం



అద్దె ఇంట్లో ఎందుకు ఉండాలి?

సొంత ఇల్లు సొంతం చేసుకోవచ్చు కదా!

విశిష్ట లక్షణాలు

- ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న, స్పష్టమైన టైటిల్‌తో 100% ఎటువంటి ఆటంకాలు లేని భూమి.
- ఈ ప్రాజెక్ట్‌కు స్పష్టమైన టైటిల్ ఉంది మరియు అవసరమైన అనుమతులతో అభివృద్ధి చేయబడింది.

అత్యంత విలువైన
ప్రాంతాలలో
సొంత ఇంటి కలను
సాకారము
చేసుకునే అవకాశము













ప్రతిపాదిత
ఇందిరమ్మ ఇండ్లు టవర్లు


Bedroom
9'-0"X10'-0"
Bath & W/C
5'-7.5" X 4'3"
Living
9'-4.5"X20'-8"
Kitchen
5'-6"X6'-0"
Utility
3'-1.5" x 5'


తూర్పు ముఖం


Utility
3'-1.5" x 5'
Kitchen
5'-6"X6'-0"
Bath & W/C
5'-7.5" X 4'3"
Living
9'-4.5"X20'-8"
Bedroom
9'-0"X10'-0"

పడమర ముఖం

విలువైన ప్రాంతాలు

KPHB కాలనీ



రాయదుర్గం




అంబర్‌పేట్



మైలార్‌దేవ్‌పల్లి



(CURE) ప్రాంతంలో ఇందిరమ్మ ఇం




- KPHB కాలనీ
- బండ్లగూడ (ఎల్ఐజి కాలనీ)
- కౌకూర్
- పోచారం (ఎల్ఐజి కాలనీ)
- రాయదుర్గం
- హకీంపేట్ దర్గా
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ
- మైలార్‌దేవ్‌పల్లి
- జలపల్లి
- గాజులరామారం
- రెడ్ హిల్స్ & నీలోఫర్ హాస్పిటల్
- నంది ముసలి గూడ
- సిటీ పోలీస్ లైన్స్ (అంబర్‌పేట్)
- పాటి గడ్డ
- బోయిన్‌పల్లి
- గడ్డిఅన్నారం, R&B కాలనీ
- కుల్సుంపుర (పోలీసు క్వార్టర్స్)

ఇండ్లు నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతాలు

ఇందిరమ్మ ఇండ్లు

సర్వేస్ కృతే గృహాణి
TELANGANA HOUSING BOARD





ఇందిరమ్మ ఇండ్లు

క్యూర్ ఏరియాలో సరసమైన యాజమాన్య ఫ్లాట్లు

కార్పెట్ ఏరియా : 400 చదరపు అడుగులు
బిల్ట్-అప్ ఏరియా : 528 చదరపు అడుగులు
ప్రభుత్వ రాయితీ : రూ. 5.00 లక్షలు
భూమి ఖర్చు : ఉచితం

దరఖాస్తు విధానం

మీ-సేవ (MeeSeva) ద్వారా దరఖాస్తులు సమర్పించాలి.
దరఖాస్తుకు అసెంబ్లీ నియోజకవర్గం ప్రాతిపదికగా ఉంటుంది.
తిరిగి చెల్లించబడు ధరావత్ సొమ్ము (Refundable Deposit) : రూ. 10,000/-

కార్యక్రమ ముఖ్యాంశాలు

తెలంగాణ ప్రభుత్వం - తెలంగాణ హౌసింగ్ బోర్డ్

ఉద్దేశ్యం

- అర్హులైన అల్పాదాయ వర్గ పట్టణ కుటుంబాలకు ప్రణాళికాబద్ధమైన, అందుబాటు ధరలలో సొంత ఫ్లాట్లను అందించడం.
- అర్హులైన కుటుంబాలకు సొంత స్థలాలు లేని చోట, అనువైన ప్రభుత్వ భూములను నిలువు అభివృద్ధి (వర్టికల్ డెవలప్‌మెంట్) పద్ధతి ద్వారా ఉపయోగించడం.
- పారదర్శకమైన డిమాండ్ సర్వే, అర్హత ధృవీకరణ, లబ్ధిదారుల ఎంపిక మరియు దశలవారీ నిర్మాణం ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం.
- లక్ష ఇళ్ల పూర్తి స్థాయి కార్యక్రమానికి విస్తరించే ముందు, ప్రస్తుతం CURE ప్రాంతంలో పైలట్ దశను ప్రతిపాదించడం జరిగింది.

ఫ్లాట్ విస్తీర్ణం:	ప్రభుత్వ రాయితీ:	భూమి ఖర్చు	దరఖాస్తు
528 చ. అ.	రూ. 5.00 లక్షలు	ఉచితం	మీ-సేవ లేదా వాట్సాప్‌ద్వారా చేసుకోండి

ప్రతిపాదిత యూనిట్ల వివరాలు

ఫ్లాట్ల సంఖ్య	అంచనా విస్తీర్ణం	తాత్కాలిక లబ్ధిదారుని వాటా (రాయితీ మినహాయించి)
7680	528 చ. అ.	రూ. 6.00 లక్షలు

అర్హత, నిబంధనలు మరియు షరతులు

అర్హత నియమాలు, ప్రభుత్వ ఉత్తర్వులు మరియు పథకం నోటిఫికేషన్ ప్రకారం ఉంటుంది.

సాధారణ అర్హత

- దరఖాస్తుదారు కనీసం 10 సంవత్సరాలుగా హైదరాబాద్ (క్యూర్) నివాసి అయి ఉండాలి.
- దరఖాస్తుదారు /కుటుంబానికి (ఔటర్‌రింగ్ రోడ్ / క్యూర్) ప్రాంతంలో ఇల్లు /ఫ్లాట్ / ప్లాట్ (స్థలం) సొంతంగా ఉండకూడదు.
- ఒక కుటుంబం - ఒక దరఖాస్తు - ఒక ఫ్లాట్.
- దరఖాస్తుదారు ఇంతకు ముందు ఇలాంటి గృహ ప్రయోజనాన్ని పొంది ఉండకూడదు.
- తప్పుడు ప్రకటన, వాస్తవాలను దాచిపెట్టడం లేదా నకిలీ దరఖాస్తు చేయడం వంటివి తిరస్కరణకు/రద్దుకు దారితీయవచ్చు.
- దరఖాస్తు చేస్తున్న నియోజకవర్గం / యూనిట్ నివాసి అయి ఉండాలి.

ఆదాయం మరియు కేటగిరీ షరతులు

- డిమాండ్ నోటిఫికేషన్ ప్రకారం, వార్షిక కుటుంబ ఆదాయం రూ. 6.00 లక్షల వరకు ఉండాలి.
- ఏదైనా రిజర్వేషన్ లేదా ప్రాధాన్యతకు సంబంధించి వర్తించే రాష్ట్ర ప్రభుత్వ విధానం / తెలంగాణ గృహనిర్మాణ మండలికి అనుగుణంగా.

ముఖ్య నిబంధనలు

బదిలీ / అమ్మకం / అద్దెకు ఇవ్వడం కుదరదు

10 సంవత్సరాల వరకు లేదా నోటిపై చేయబడిన లాక్-ఇన్ పీరియడ్ వరకు అమ్మకం లేదా అద్దెకు ఇవ్వడం కుదరదు. గృహ రుణం కోసం బ్యాంకు తనఖా అనుమతించబడింది.

నిర్వహణ మరియు పార్కింగ్

అప్పగింతకు ముందు నిర్వహణ ప్రణాళిక, సంక్షేమ సంఘం మరియు నిర్వహణ నిధి గురించి తెలియజేయవచ్చు. ద్విచక్ర వాహనాల పార్కింగ్ మాత్రమే కల్పించబడుతుంది.

రిజిస్ట్రేషన్

పూర్తి చెల్లింపు, అర్హత సమ్మతి మరియు డాక్యుమెంటేషన్ తర్వాత ఫ్లాట్ మరియు భూమి యొక్క అవిభక్త వాటా బదిలీ చేయబడుతుంది.

డిమాండ్ రిజిస్ట్రేషన్

డిమాండ్ రిజిస్ట్రేషన్ కేటాయింపు హక్కును కల్పించదు. తుది కేటాయింపు ధృవీకరణ, లాటరీ మరియు లభ్యతకు లోబడి ఉంటుంది.

తుది అధికారం

ప్రభుత్వం/టీజీహెచ్‌బీ ఎప్పటికప్పుడు స్పష్టతలను జారీ చేయవచ్చు లేదా పథకం నిబంధనలను సవరించవచ్చు & ఏవైనా వివాదాలను పరిష్కరించడంలో తుది అధికారాన్ని కలిగి ఉంటుంది.

యాజమాన్య హక్కుల రిజర్వేషన్

SC	ST	BC	PH	ప్రభుత్వ అవుట్‌సోర్సింగ్ / నాల్గవ తరగతి ఉద్యోగులు / పారిశుధ్య కార్మికులు	మొత్తం
14%	5%	16%	5%	10%	50%

1. పైన పేర్కొన్న కేటాయింపులన్నింటిలోనూ మహిళలకు 30% రిజర్వేషన్ కల్పించబడుతుంది.
2. మిగిలిన 50% వాటా ఇతర దరఖాస్తుదారులకు (జనరల్ కేటగిరీ) కేటాయించబడుతుంది.
3. ఆదాయ అర్హత నిబంధనలకు లోబడి, ఏదైనా ప్రభుత్వ శాఖ లేదా ప్రభుత్వ రంగ సంస్థలో కాంట్రాక్ట్/అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ విభాగం కింద దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

దరఖాస్తు చేసుకునే విధానం మరియు కావలసిన పత్రాలు

అర్హులైన కుటుంబాల నుండి మీసేవ / వాట్సాప్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి

పారదర్శక దరఖాస్తు మరియు కేటాయింపు ప్రక్రియ

1 దరఖాస్తు చేయండి:
ఫీజు మరియు EMDతో మీసేవలో దరఖాస్తును సమర్పించండి

→

2 పరిశీలన:
కేటగిరీ, పత్రాలు మరియు చెల్లింపును తనిఖీ చేయడం

4 లాటరీ:
అందుబాటులో ఉన్న యూనిట్ల కంటే డిమాండ్ ఎక్కువగా ఉంటే భౌతిక డ్రా

→

3 ధృవీకరించడం
ఆదాయం, కుటుంబం మరియు డూప్లికేట్‌ల 360-డిగ్రీల తనిఖీలు ధృవీకరించడం

5 కేటాయింపు & చెల్లింపు:
తాత్కాలిక కేటాయింపు, క్షేత్రస్థాయి ధృవీకరణ మరియు దశలవారీ చెల్లింపులు

→

6 రిజిస్ట్రేషన్:
ఒప్పందం, రిజిస్ట్రేషన్ మరియు అప్పగింత

దరఖాస్తు రుసుము మరియు తిరిగి చెల్లించబడు ధరావత్ సొమ్ము (Refundable Deposit)

దరఖాస్తు రుసుము	తిరిగి చెల్లించబడు ధరావత్ సొమ్ము (Refundable Deposit)	వాపసు
దరఖాస్తుకు రూ. 100/-	రూ. 10,000/-	దరఖాస్తు రుసుము వాపసు ఇవ్వబడదు మరియు కేటాయించబడకపోతే ధరావత్ సొమ్ము (Refundable Deposit) వాపసు ఇవ్వబడుతుంది.

సమర్పించవలసిన / అప్‌లోడ్ చేయవలసిన పత్రాలు

దరఖాస్తు చేసే సమయంలో కుల, జీతభత్యాల లేదా సర్వీసు ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. వీటిని లాటరీ సమయంలో సమర్పించవచ్చు.

దరఖాస్తుదారులు చేయవలసినవి మరియు చేయకూడనివి

- నోటిపై చేసిన ఒక యూనిట్‌కు మాత్రమే దరఖాస్తూ చేయండి.
- ధరఖాస్తుదారుడి స్వంత మొబైల్ నంబర్ మరియు బ్యాంకు ఖాతాను మాత్రమే ఉపయోగించండి.
- దరఖాస్తు రసీదు, అంగీకార పత్రం మరియు దరఖాస్తు సంఖ్యను భద్రంగా ఉంచండి.
- అధికారిక వెబ్‌సైట్ లోని సమాచారాన్ని మాత్రమే అనుసరించండి.
- అసలు పత్రాలను సిద్ధంగా ఉంచి, ప్రతి దశలో చెల్లింపులను గడువులోపు చేయండి.

- ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు చేయకూడదు.
- ఇతరుల ఖాతాలను ఉపయోగించకూడదు.
- దళారులు , ఏజెంట్లు లేదా అనధికారిక లింకులకు డబ్బులు చెల్లించకూడదు. (ఎవరూ కేటాయింపుకు హామీ ఇవ్వలేరు).
- లాక్-ఇన్ / ఆక్యుపెన్సీ నిభందనలను ఉల్లంగించి ప్లాట్‌ను అమ్మడం, అద్దెకు ఇవ్వడం, బదిలీ చేయడం లేదా ఖాళీగా ఉంచడం చేయకూడదు.

కేటాయింపు ప్రక్రియ మరియు చెల్లింపుల షెడ్యూల్

పారదర్శక పరిశీలన, సమగ్ర (360-డిగ్రీల) ధృవీకరణ మరియు ప్రత్యక్ష లాటరీ ఆధారిత కేటాయింపు.

లబ్ధిదారు చెల్లింపుల షెడ్యూల్ సూచిక

దశ	చెల్లింపు
దరఖాస్తు దశ	రూ. 100/- దరఖాస్తు రుసుము మరియు రూ. 10,000/- తిరిగి చెల్లించబడు ధరావత్ సొమ్ము (Refundable Deposit)
తాత్కాలిక కేటాయింపు	రూ. 1.00 లక్ష
RCC నిర్మాణం పూర్తి	రూ. 2.00 లక్షలు
ఫినిషింగ్ దశ	రూ. 2.00 లక్షలు
పూర్తి మరియు అప్పగింతకు సిద్ధం	మిగిలిన మొత్తం మరియు ఏవైనా ఇతర రుసుములు (తెలియజేసిన విధంగా)

నిరాకరణ :

1. ఈ బ్రోచర్ ప్రతిపాదిత సరసమైన గృహనిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన ప్రజా సమాచారం కోసం మాత్రమే ఉద్దేశించబడింది.
2. ఈ పథకం, అర్హతా షరతులు, లబ్ధిదారుల వాటా, ప్రదేశాలు, రిజర్వేషన్, సబ్సిడీ, చెల్లింపుల పట్టిక, కేటాయింపు విధానం మరియు ఇతర నిబంధనలు జి.ఓ.ఎం.ఎస్.నెం.23, తదుపరి ప్రభుత్వ ఉత్తర్వులు, డిమాండ్ సర్వే నోటిఫికేషన్, తెలంగాణ హౌసింగ్ బోర్డ్ నిబంధనలు మరియు ఎప్పటికప్పుడు నోటిపై చేయబడిన షరతులకు లోబడి ఉంటాయి.
3. ఏదైనా వైరుధ్యం ఉన్నట్లయితే, ప్రభుత్వ ఉత్తర్వులు మరియు అధికారిక నోటిఫికేషన్లే చెల్లుబాటు అవుతాయి.
4. బ్రోచర్‌లోని చిత్రాలు కేవలం ప్రాతినిధ్య ప్రయోజనం కోసం మాత్రమే.

తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ గృహనిర్మాణ మండలి

కూర్ ప్రాంతంలోని ఇందిరమ్మ ఇండ్లు సరసమైన యాజమాన్య ఫ్లాట్‌ల కోసం డిమాండ్ సర్వే నోటిఫికేషన్

డిమాండ్ నోటిఫికేషన్ నం.1/ఇందిరమ్మ ఇండ్లు/CURE/DS/2026, తేదీ: 20-07-2026

CURE ప్రాంతంలో అర్హులైన కుటుంబాల నుండి మీసేవ (Meeseva) ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

ఇందిరమ్మ ఇండ్లు

- నమోదు చేయదగిన విస్తీర్ణం : 528 చ. అ.
- ప్రభుత్వ రాయితీ : 5 లక్షలు
- భూమి ఖర్చు : ఉచితం

'దరఖాస్తు విధానం'

- దరఖాస్తు రుసుము: ఒక్కో దరఖాస్తుకు రూ.100/- (ఒకసారి మాత్రమే చెల్లించాలి, ఇది తిరిగి ఇవ్వబడదు).
- EMD / టోకెన్ అడ్వాన్స్: రూ.10,000/- (కేటాయింపు జరగకపోతే తిరిగి ఇవ్వబడుతుంది; కేటాయింపు జరిగితే లబ్ధిదారు వాటాలో సర్దుబాటు చేయబడుతుంది).
- దరఖాస్తుకు 'అసెంబ్లీ నియోజకవర్గం' ప్రాతిపదికగా ఉంటుంది.•మీ-సేవ (MeeSeva) కేంద్రాలు / meeseva.telangana.gov.in / మీ-సేవ వాట్సాప్ సేవ (8096958096) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 10-08-2026 సాయంత్రం 05:00 గంటల వరకు.

క్రమ సంఖ్య	అసెంబ్లీ నియోజకవర్గం	ప్రతిపాదిత ప్రాంతం	QR కోడ్	ఇందిరమ్మ ఇండ్లు	
				ఫ్లాట్ల సంఖ్య	ప్రతి ఫ్లాట్‌కు లబ్ధిదారుని వాటా (తాత్కాలికం) - సబ్సిడీ మినహాయించి
1	రాజేందర్‌నగర్	మైలార్‌దేవరపల్లి		480	6 లక్షలు
2	మహేశ్వరం	జల్ పల్లి		480	6 లక్షలు
3	శేరిలింగంపల్లి	రాయదుర్గం		480	6 లక్షలు
4	ఇబ్రహీంపట్నం	బండ్లగూడ (ఎల్ఐజి కాలనీ)		480	6 లక్షలు
5	మల్కాజిగిరి	కౌకూర్		480	6 లక్షలు
6	నాంపల్లి	రెడ్ హిల్స్ (HMWS&SB ఆఫీసు పక్కన)		360	6 లక్షలు
		రెడ్ హిల్స్ (నీలోఫర్ హాస్పిటల్ దగ్గర)		120	6 లక్షలు
7	ఖైరతాబాద్	హకీంపేట్ దర్గా		120	6 లక్షలు
		జూబ్లీ హిల్స్, ఎమ్మెల్యే కాలనీ దగ్గర		360	6 లక్షలు
8	కార్వాన్	కుల్సుంపురా		480	6 లక్షలు
9	బహదూర్‌పుర	నందిముసలిగూడ		480	6 లక్షలు
10	అంబర్‌పేట్	సిటీ పోలీస్ లైన్స్, అంబర్‌పేట్		480	6 లక్షలు
11	కూకట్‌పల్లి	KPHB కాలనీ		480	6 లక్షలు
12	మేడ్చల్	పోచారం(LIG Colony)		480	6 లక్షలు
13	కుత్బుల్లాపూర్	గాజులరామారం		480	6 లక్షలు
14	సనత్ నగర్	పాటిగడ్డ		480	6 లక్షలు
15	సికింద్రాబాద్ కంటోన్మెంట్	బోయిన్‌పల్లి		140	6 లక్షలు
16	మలక్‌పేట్	గడ్డిఅన్నారం, ఆర్ అండ్ బి క్వార్టర్స్		480	6 లక్షలు

కేటాయింపు ప్రక్రియ:

- అనర్హతను గుర్తించడానికి 360 ధృవీకరణ.
- లాటరీ ద్వారా కేటాయింపు.
- కేటాయించబడిన దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి ధృవీకరణ.
- కేటాయించబడని దరఖాస్తుదారులకు EMD వాపసు.

చెల్లింపుల వివరాలు:

- తాత్కాలిక కేటాయింపు: రూ. 1.00 లక్ష.
- RCC నిర్మాణం పూర్తయినప్పుడు: రూ. 2.00 లక్షలు.
- ఫినిషింగ్ పనులు: రూ. 2.00 లక్షలు.
- పనులు పూర్తయి అప్పగించే సమయానికి: మిగిలిన మొత్తం.

నిబంధనలు:

- ORR పరిధిలో ఎక్కడా సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదు.
- కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6.00 లక్షల వరకు ఉండాలి.
- 10 సంవత్సరాల వరకు అమ్మకం లేదా అద్దెకు ఇవ్వడం కుదరదు (బ్యాంకులో తాకట్టు పెట్టడానికి అనుమతి ఉంటుంది).
- ఒక కుటుంబం - ఒక దరఖాస్తు - ఒక ఫ్లాట్.
- సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం లేదా యూనిట్ పరిధిలోని నివాసితులు మాత్రమే ఆ ప్రాజెక్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

డిమాండ్ నమోదు కేటాయింపుకు ఎటువంటి హక్కును కల్పించదు.
వివరాల కోసం: TGHB వెబ్‌సైట్ //tghb.cgg.gov.in// మరియు మీసేవ .

సంప్రదింపు నంబరు : కాల్ సెంటర్
040 - 24603572

వి.పి. గౌతమ్ ఐ.ఎ.ఎస్.
వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్,
తెలంగాణ హౌసింగ్ బోర్డ్

తెలంగాణ గృహ నిర్మాణ మండలి

1వ అంతస్తు, గృహకల్ప, ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ 500001

వెబ్‌సైట్: tghb.cgg.gov.in | ఇన్‌స్టాగ్రామ్: /tghd.official